MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595




HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
బుధవారం 18-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# పోరాటమైన, త్యాగమైనా
# నా ప్రజల కోసమే



- కౌన్సిలర్లను సన్మానించిన ఎమ్మెల్యే
- పుర చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక దూర దృష్టితో తీసుకున్న నిర్ణయం
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతాభినందన



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్,మార్చి 17, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లక్కారంలోని ఎస్.ఎం.ఆర్ కన్వెన్షన్ హాల్లో చౌటుప్పల్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గముచే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞత అభినందన సభను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొనగా వారికి చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ నుండి లక్కారంలోని ఎస్ఎమ్ఆర్ గార్డెన్ వరకు భారీ ర్యాలీతో ఆహ్వానం పలికి గజమాలతో సత్కరించారు. అనంతరం నూతన పాలకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన కౌన్సిలర్ గా ఎంపికైన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... చౌటుప్పల్ మున్సిపాలిటీ గెలుపులో సమన్వయంతో పనిచేసిన ప్రతి ఒక నాయకునికి, కార్యకర్తకి కృతజ్ఞతలు తెలియజేశారు.

2లో



# యాదాద్రిని డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్

**చౌటుప్పల్,మార్చి 17, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి జిల్లాలో డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. మంగళవారం మినీ మీటింగ్ హాలులో ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి , వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా విద్యా,తదితర సంబంధిత విభాగాలతో కలిసి డ్రగ్స్ నిర్మూలన పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

2లో

# 20న జరిగే క్రికెట్ టోర్నమెంట్ కి జగదీశ్వర్ గౌడ్‌ని ఆహ్వానించిన యలమంచి ఉదయ్ కిరణ్



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తూ, రాష్ట్ర బడ్జెట్‌లో క్రీడా రంగానికి ప్రత్యేక నిధులు కేటాయించడం అభినందనీయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు మియాపూర్ మెట్రో గ్రౌండ్‌లో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా, స్థానిక యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో జగదీశ్వర్ గౌడ్ ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో యలమంచి ఉదయ్ కిరణ్ , నాని, అశోక్, గిరి, రత్నాచారి, నందు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిని డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుత యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు వారికి ముందస్తు అవగాహన సదస్సులు నిర్వహించి డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని కోరారు.ఎవ్వరైనా మాదకద్రవ్యాల రవాణా వినియోగం చేస్తే ఎన్.డి. పి.ఎస్ చట్టం ప్రకారం శిక్షా అర్హులు అవుతారని తెలిపారు.కాలేజీ, ఫ్యాక్టరీ లలో ప్రత్యేక నిఘా పెట్టి నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు. కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.మున్సిపల్ పరిధి, గ్రామపంచాయతీ పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగంపై జరిగే దుష్పరిణామాలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. చదువు మధ్యలో మానేసిన విద్యార్థులపై నిగా పెట్టాలన్నారు.జిల్లాలో గంజాయి రవాణా సరఫరా చేసిన వారిని గుర్తించి పోలీస్ శాఖ ద్వారా 7 కేసులు, ఎక్సైజ్ శాఖ ద్వారా 3 గంజాయి కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.అన్ని విభాగాల సమన్వయంతో జిల్లాలో డ్రగ్స్, గుడుంబా, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని ఆయన సూచించారు.



డగ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహించాలి : ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ... కాలేజీ,ఫ్యాక్టరీ, గ్రామాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. యువత డ్రగ్స్ కి అలవాటు పడకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి మనోహర్, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోరాటమైన, త్యాగమైనా నా ప్రజల కోసమే

ఓడిపోయిన అభ్యర్థులకు తన పూర్తి సహకారం ఉంటుందని అధైర్య పడవద్దని సూచించారు. ఓడిపోయినంత మాత్రాన కుంగిపోవద్దన్నారు. ప్రజాక్షేత్రంలో గెలుపోటములు సహజమని తెలిపారు. అందరం సమన్వయంతో కలిసి చౌటుప్పల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు. చౌటుప్పల్ ప్రాంతంలో భూమి కాలుష్యం, నీటి కాలుష్యం, వాయు కాలుష్యం ఎక్కువవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చౌటుప్పల్ పట్టణంలో అనధికారిక లెక్కల కంటే ఎక్కువగా లక్ష జనాభా ఉందని, ఈ జనాభాకి సరిపడా మౌలిక వసతుల కల్పన జరగాలన్నారు. అవుటర్ సమీపంలో ఉండడమే కాకుండా రీజినల్ రింగ్ రోడ్ తో పాటు రీజనల్ రింగ్ రైలు కూడా వస్తుందని తెలిపారు.రాబోయే కాలంలో చౌటుప్పల్ కీలక ప్రాంతంగా మారనుందని అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక దూర దృష్టితో తీసుకున్న నిర్ణయమన్నారు. కులాలతో రాజకీయం చేసేవారు కొంతకాలమే ఉంటారు కానీ మానవత్వంతో పని చేసే వారే ప్రజల్లో చెరగని ముద్ర వేస్తారన్నారు. రాజగోపాల్ రెడ్డి అంటేనే



అందరి మనిషి అని, అధికారాన్ని,పదవిని ఒక బాధ్యతగా స్వీకరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా ఎవరు కష్టపడుతున్నారో అధిష్టానానికి తెలుసునన్నారు. తప్పకుండా రాబోయే కాలంలో మంత్రి పదవి వస్తుందని ఆశిస్తున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల్లో ఉండి నిజాయితీగా పనిచేసే వ్యక్తులు ఎమ్మెల్యేలుగా చేయాలనేది నా ఆలోచన విధానమన్నారు. తెలంగాణ రాజకీయాలలో మార్పు తీసుకురావాల్సిన బాధ్యత నాలాంటి వ్యక్తిపై ఉందన్నారు. తెలంగాణలో పేద ప్రజలకు న్యాయం జరగాలంటే మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పోరాటమైన, త్యాగమైనా నా ప్రజల కోసమే నని తెలిపారు. రాజకీయాలు, పదవులు, అధికారాన్ని అడ్డం పెట్టుకొని డబ్బులు సంపాదించడానికి తాను రాజకీయాలలోకి రాలేదని, ప్రజాసేవకే తన జీవితం అంకితమని తెలిపారు.

## ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా :మోగుదాల పావని రమేష్ గౌడ్

ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఏర్పాటుచేసిన కృతజ్ఞతాభినందన సభ లో చౌటుప్పల్ మున్సిపల్ మున్సిపల్ చైర్ పర్సన్ పాల్గొని మాట్లాడుతూ... మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్,వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# పోలీసు ముస్లిం సిబ్బందికి ఇఫ్తార్ విందు: ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 17:** సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ముస్లిం సిబ్బందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని, ఈ నెలలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్ష పాటిస్తారని తెలిపారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెల అయిన రంజాన్ సందర్భంగా ఉపవాసాన్ని ముగించేందుకు సాయంత్రం మగ్రిబ్ నమాజ్ అనంతరం తీసుకునే ఆహారమే ఇఫ్తార్ అని వివరించారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మార్చి 17న జిల్లా పోలీసు మోటర్ వెహికల్ సెక్షన్‌లో 'దావత్-ఇ-ఇఫ్తార్' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ విందులో జిల్లా పోలీసు అధికారులతో పాటు ముస్లిం సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపవాస దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, డీఎస్పీలు సత్యయ్య గౌడ్, ప్రభాకర్, సురేందర్ రెడ్డి, ఎఆర్ డీఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్లు రమేష్, రాము నాయుడు, రామకృష్ణ రెడ్డి, క్రాంతి కుమార్, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, డానియెల్, శ్రీనివాస్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలి

**భువనగిరి, మార్చి 17(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేసినారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ హాజరై మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక వాగ్దానాలు ప్రకటించి అమలు మాత్రం చేయడం లేదని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు తప్ప పెన్షన్ల పెంపు, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు నెలకు 2500 రూపాయలు, నిరుద్యోగ భృతి, దళితులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బంద్ పథకం, పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా లాంటివి ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు. పాలకులు ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టడానికి హామీలను ఇచ్చి గెలిచిన తర్వాత అమలు మాత్రం చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ఈ బడ్జెట్ సమావేశాల్లో హామీల అమలుకు తగిన నిధులు కేటాయించి వాటన్నింటినీ అమలు చేయాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలను, పోరాటాలను కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు మోట ఎల్లయ్య, కొండపురం యాదగిరి, మధ్యపురం బాల్ నర్సింహ, జిట్ట అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

- బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలోఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేయాలని స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,కొప్పుల యాది రెడ్డి హాజరు కావడంజరిగింది. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నయవంచన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి , మహాలక్ష్మి,పింఛన్ల పెంపు,రైతు రుణమాఫీ,రైతు భరోసా,కౌలు రైతులకు భృతి, కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇలా ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని లేనియెడల ఎక్కడికక్కడ ఈ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని, స్థానిక ఎమ్మెల్యేని గ్రామాలలో,తిరగకుండా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తాహసిల్దార్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,బందారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, కందుల తానేష, మైసొల్ల రామ నర్సు, మంద నరసింహ,రాస వెంకట్,బొడిగె ఆనంద్,పాక పుల్లయ్య,బచ్చు



శ్రీనివాస్,బుంగమట్ల మహేష్,వార్డ్ మెంబర్లు దంతూరి అరుణ్,ఆవుల భిక్షం,నారి లింగస్వామి, భారతీయ జనతా పార్టీ మండల పదాధికారులు మందుల నాగరాజు, మందడి రంజిత్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీలు లోడే లింగస్వామి గౌడ్,గంగాధర్ దయాకర్,మండల మోర్చాల అధ్యక్షులు కొత్త రామచంద్రరు, మండలనాయకులు రమేష్,గోగుమహేష్, శ్రవణ్,శశికుమార్, సోలిపురం జనార్ధన్ రెడ్డి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భూ నిర్వాసితులకు అండగా మార్చి 22న ఖమ్మం నగరం బంద్ .. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పిలుపు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** గత నెల 24న నిరుపేదలు ఖమ్మం పరిసర ప్రాంతం వెలుగుమట్ల ప్రాంతంలో కూల్చివేయబడిన విషయం తెలిసిందే కూల్చి వేసిన దగ్గరే ఇండ్లను నిర్మాణం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భూ నిర్వాసితులకు అండగా మొదటి నుంచి పోరాడుతుంది. ఆ పోరాట ఫలితంగానే గత వారం రోజుల కిందట 311 మందికి మాత్రమే ఇళ్ల పట్టాలు అందించడం జరిగింది. ఇంకా పట్టాలు అందించాల్సిన కుటుంబాలు నిరుపేద కుటుంబాలు వందల సంఖ్యలో ఉన్నాయి. ఇల్లు కూల్చివేయబడ్డ ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పట్టాలు పంపిణీ చేసి అందించాలని సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ నాయకులు ఆవునూరి మధు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 22 వ తారీకు నాడు ఖమ్మం నగరం బంద్ జరుగుతుందని ప్రజలు పార్టీ శ్రేణులు వివిధ వ్యాపార వర్గాల వారు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసి నిరుపేదలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య మాట్లాడుతూ ఈనెల 22న తలపెట్టనున్న ఖమ్మం నగర బంద్




సందర్భంగా నగరంలో భారీగా మోటార్ సైకిల్ ర్యాలీ ముందు రెండు రోజులు నిర్వహిస్తామని, విస్తృతంగా కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తూ మందు జరుగుతుందని ఈ బందులో భూ నిర్వాసితులతో పాటువివిధ వర్గాల ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్రప్రసాద్ జిల్లా నాయకులు వెంకట్రామిరెడ్డి, వై ప్రకాష్,కాసిం,గిరి,సురేష్,లక్ష్మీ, గొర్రెపాటి రమేష్, సుదర్శన్,మోహన్ రావు, జానకి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు..

# గ్రామపంచాయతీ కార్మికుడు కల్యారియాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- సి ఐ టీ యు డిమాండ్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామపంచాయితీకి చెందిన వాటర్ మెన్ కల్యారి యాదయ్య అకస్మాత్తుగా మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని కి ఐదు లక్షల ఎక్స్ గ్రేసియా ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వాటర్,మెన్, కల్యారియాదయ్య మృతదేహంపై పుష్ప మాల వేసిశ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ కేర్చిపల్లి గ్రామంలో వాటర్ మెన్ గా కలుకూరి యాదయ్య గత 31 సంవత్సరాల నుండి పనిచేసిఊరికి సేవలు అందించారు. మల్టీపర్పస్ విధానం వచ్చిన తర్వాత వి ల్లగడ్డలో రోడ్లన్నీ శు భ్రం చేస్తూ మోరీలు క్లీన్ చేస్తూ వాటర్ మెన్ గా గూడానికి సేవలు చేశారని వారి మరణం గ్రామపంచాయతీకి తీరని లోటుఅని ఆవేదన



వ్యక్తం చేశారు. యాదయ్య వృద్ధాప్యంవచ్చినప్పటికీ గ్రామపంచాయతీ కార్మికులసమస్యలపైచేసే ఉద్యమాలలో చురుకుగా పాల్గొనే వారని అన్నారు. అకస్మాత్తుగా మరణించినటువంటి యాదయ్య కుటుంబానికి ప్రభుత్వం ఐదు లక్షల ఎక్స్ గ్రేసీయ్ చెల్లించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ మల్లేశం, రైతు సంఘం నాయకులు కందటి సత్తిరెడ్డి, గ్రామస్తులు సత్తిరెడ్డి నరసింహ, గ్రామ పంచాయతీ కార్మికులుస్వామి యాదయ్య, యాదమ్మ, గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల చెంతకే విద్యుత్ శాఖ

- మర్రిగూడ ప్రజా బాటలో సమస్యల తక్షణ పరిష్కారం.
- నాణ్యమైన విద్యుత్ సరఫరాయే లక్ష్యం -సిఇ బాలస్వామి



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** విద్యుత్ వినియోగదారుల సమస్యలను వారి గ్రామాల్లోనే పరిష్కరించి, అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ ప్రజా బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో, మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో, విద్యుత్ శాఖ సిఇ బాలస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని, క్షేత్రస్థాయిలో విద్యుత్ వ్యవస్థ పనితీరును సమీక్షించారు. అధికారులు నేరుగా గ్రామాలకే వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు, ఈ కార్యక్రమం ఒక వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తక్కువ వోల్టేజ్, వేలాడుతున్న లూజ్ వైర్లు, బిల్లింగ్ లోపాలు, ట్రాన్స్ఫార్మర్ల సమస్యలను గుర్తించి అక్కడికక్కడే పరిష్కరించారు. అగ్రికల్చర్ సర్వీసుల వద్ద లోడ్ బ్యాలెన్సింగ్ పనులు చేపట్టి, మరమ్మతులు అవసరమైన ట్రాన్స్ఫార్మర్లను పునరుద్ధరించారు. తరచుగా విద్యుత్ నిలిచిపోయే ఫీడర్లను గుర్తించి, భవిష్యత్తులో అంతరాయాలు కలగకుండా ప్రత్యేక మరమ్మతులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. కేవలం సమస్యల పరిష్కారమే కాకుండా, విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. సురక్షితమైన విద్యుత్ వినియోగం, డిజిటల్ పద్ధతుల్లో బిల్లుల చెల్లింపుల ప్రాధాన్యతను వివరించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, వినియోగదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి వెంకటేశం, డిఈ బాల్య నాయక్, ఏడి సాగర్ రెడ్డి, ఏఈ సందీప్, ఫోర్ మెన్ రవికుమార్, మర్రిగూడ విద్యుత్ శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అప్పారెడ్డిపల్లి చెరువు కబ్జాపై కఠిన చర్యలు తీసుకుంటాం. .

- మూడు రోజుల్లో పత్రాలు ఇవ్వాలి..
- డీఈఈ సమ్మయ్య..
- వారం లోపే నాలా పూర్వస్థితికి పునరుద్ధరణ:



**రంగారెడ్డి ప్రతినిధి క్రైమ్ మిర్రర్):** మాడ్గుల మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొత్త చెరువు అలుగు, నాలా అన్యాక్రాంతమవుతున్న విషయం పై గ్రామస్తులు పలుమార్లు రెవెన్యూ తహసిల్దార్, ఇరిగేషన్ ఏఈ, డీఈఈ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన అధికారులు మూడవసారి చెరువును సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామ రైతుల సమక్షంలో అక్రమంగా ఆక్రమణకు పాల్పడిన జంగారెడ్డికి మూడు రోజుల్లో సంబంధిత పత్రాలను సమర్పించాలని ఆదేశించారు. డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) సమ్మయ్య మాట్లాడుతూ, తమ శాఖ వద్ద ఉన్న డిజైన్ నమూనా ప్రకారం నాలాను ఒక వారం రోజుల్లో పూర్వస్థితికి తీసుకురావడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు అత్యంత ఉపయోగకరమైన చెరువులను కబ్జా చేసి ధ్వంసం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉడుతల చంద్రయ్య, మల్లయ్య, యాదయ్య, చంద్రయ్య, శ్రీకాంత్, రాములు, వెంకటేష్, నరసింహ, శ్రీశైలం, పాపయ్య, తోట జంగయ్య, వరికుప్పల లింగం, గోవింద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కార్మికులకు సక్రమంగా జీతాలు చెల్లిస్తుంది

**సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటశీ వెంకటేశం**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** పారిశుధ్య కార్మికుల విధులు మరియు ప్రభుత్వ ప్రతిష్టపై జరుగుతున్న అసత్య ప్రచారాల ఖండన.సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటశీ వెంకటేశం మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం (పి ఎఫ్ యం ఎస్) నిధుల నుండి అన్ని గ్రామపంచాయతీలో జీతాలు ఇవ్వడం జరిగినది. గత పదేళ్ల పాలనలో పారిశుధ్య కార్మికుల జీతాల విషయంలో ఉన్న ఇబ్బందులను తొలగించి, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులకు సక్రమంగా జీతాలు చెల్లిస్తోంది. ప్రస్తుతం కేవలం రెండు నెలల బకాయిలు మాత్రమే ఉండగా, ప్రతిపక్ష పార్టీకి చెందిన వారు కావాలనే ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి పై మరియు మన నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం పై అసత్య ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. పారిశుధ్య కార్మికులు విధులకు రావడం లేదని, సర్పంచ్ స్వయంగా చెత్త సేకరణ చేస్తున్నారని వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదు. చెత్త సేకరణ ట్రాక్టర్ల పై కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారు. వాస్తవాలను మరుగున పెట్టి, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం మా ప్రభుత్వంపై మరియు మా ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. ఇకనైనా ఇలాంటి బద్నాం చేసే ప్రయత్నాలను మానుకోవాలని, గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాము.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి: సింధు ఆదర్శ్ రెడ్డి

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 17:** భారతినగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఈరోజు జోనల్ కమిషనర్ హేమంత్ ను కలిసి పలు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తన కార్పొరేటర్ పదవీకాలంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అలాగే భారతినగర్ డివిజన్‌లోని బాంబే కాలనీ రైతు బజార్లో దుకాణాల కేటాయింపు అంశాన్ని కూడా వారి దృష్టికి తీసుకెళ్లారు. రైతు బజార్‌లో 22 దుకాణాలను స్వయం సహాయక సంఘాల మహిళలకు కేటాయించాలని ఆమె సూచించారు. ఇంకా మిగిలిన 33 దుకాణాల కేటాయింపును త్వరితగతిన పూర్తి చేయాలని, సింగిల్ బిడ్ వచ్చిన దుకాణాలను ఇప్పటికే ఉన్న కేటాయింపుదారులకే కేటాయించాలని తెలిపారు. వీరిలో ఎక్కువ మంది మహిళలు ఉన్నందున వారికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ అంశాలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ హేమంత్ హామీ ఇచ్చినట్లు సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు.



# అసెంబ్లీ సమావేశాల్లో వికలాంగులకు ఐదుశాతం బడ్జెట్ కేటాయించాలి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నెమలి కాలువ గ్రామంలో ఎన్ పి ఆర్ డి గ్రామ కమిటీ సమావేశంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేంద్ర మాట్లాడుతూ మంగళవారం నుండి అసెంబ్లీ బడ్జెట్ సమావేశ,జరుగుతున్నది కాబట్టి ఈ బడ్జెట్లో వికలాంగులకు ఐదు శాతం వెంటనే అమలు చేయాలి. ఇప్పటికీ బడ్జెట్ లేక వికలాంగులకు సర్టిఫికెట్ వచ్చి కూడా సుమారు ఐదు సంవత్సరాలలో గడుస్తున్న పెన్షన్ ఇచ్చే పరిస్థితి లేదు,ఈ బడ్జెట్ లో పెట్టి వెంటనే పెన్షన్ ఇవ్వాలి ఇప్పటికీ పెన్షన్ బకాయి పడ్డ డబ్బులు వెంటనే అమలు చేయాలి వికలాంగులకు పరికరాలు ఇస్తామని ఇప్పటికీ మూడు దఫాలో అప్లికేషన్ పెట్టుకున్నా ఏ ఒక్కరికి కూడా బడ్జెట్ లేదని పరికరాలు పంపించేసి పరిస్థితి లేదు వెంటనే ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న,వికలాంగులకు ఉపాధి అవకాశాల్లో రుణాలు ఇస్తామని ఇప్పటికీ బ్యాంకు ద్వారా ఏ మాత్రం రుణం ఇచ్చే పరిస్థితి లేదు ఇప్పుడు బడ్జెట్ పెట్టి ప్రతి వికలాంగునికి ఎలాంటి చర్చలు లేకుండా ప్రభుత్వం బ్యాంకుల ద్వారా 10 లక్షల రూపాయలు రుణం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం వికలాంగులకు ఎన్నికల్లో ముందు హామీ ఇచ్చిన ఇప్పటికీ 27 నెలలు గడిచిన 6000 రూపాయలు పెన్షన్ ఇస్తానని ఇచ్చే పరిస్థితి లేదు ఇప్పటికి బడ్జెట్ పెట్టి మీరు ఇచ్చిన హామీలను 6000 రూపాయలు పెన్షన్ వెంటనే ఇవ్వాలని వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని వికలాంగులకు అంతో దయ రేషన్ కార్డు 35 కిలోల బియ్యం వెంటనే ఇవ్వాలని వికలాంగులకు ఎన్నికలలో అవకాశం కొరకు నామినేటెడ్ పోస్టులుగ్రామపంచాయతీ నుంచి అసెంబ్లీ పార్లమెంట్ వరకు నామినేట్ పోస్టు అమలు చేయాలని, వికలాంగులకు సంక్షేమ శాఖను వెంటనే ప్రత్యేక శాఖను గుర్తించాలి ఏర్పాటు చేయాలి ఇప్పటికీ శిశు సంక్షేమ శాఖలో వికలాంగులని విలియం చేయడం జరిగింది వెంటనే సపరేట్గా వికలాంగుల సంక్షేమ శాఖని ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్ని పెట్టాలని డిమాండ్ చేస్తున్న ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మీరు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీల్లో వికలాంగుల సమస్యలు పరిష్కారం అమలు చేస్తారని లేదంటే అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ పెట్టకపోతే అసెంబ్లీ ముట్టడిస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి వలిగొండ మండల అధ్యక్షురాలు బర్ల పార్వతమ్మ నమిలి కాల్వ గ్రామ అధ్యక్షులు పర్వతం అంజయ్య,ఉపాధ్యక్షులు పిట్టల మహేందర్ ప్రధాన కార్యదర్శి నిడిగొండ శివ సహాయక కార్యదర్శి ఎదురుగట్ల యాదమ్మ కోశాధికారి వంగాల కుమార్ పర్వతంశాంతకుమారి జానీ దయాకరు సబిత లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పథకం ప్రకారమే దాడి చేశారు:బీజేపీ




**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూర్ మున్సిపాలిటీలో ఆదివారం బిజెపి కార్యకర్తలపై జరిగిన దాడికి నిరసనగా చండూరు పట్టణంలో వ్యాపార సంస్థలు బంద్ చేయించిన బిజెపి నాయకులు.బంద్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధానకార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్,బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకం ప్రకారం గతంలో హెచ్చరించిన మాదిరిగానే నిన్న దాడి చేశారు,ఈ దాడిని ప్రజాస్వామ్యం నమ్మే యావత్ ప్రజాస్వామ్యాన్ని నమ్మేట్టు ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. గతంలో ఇలాంటి సంఘటనలు ఎన్నడూ జరిగి ఉండవు. ఇది పథకం ప్రకారము బిజెపి కార్యకర్తలను హత్య చేయడానికి ప్లాన్, మున్సిపల్ ఎలక్షన్లు జరిగి నెల రోజులు కాకముందుకే చండూరులో గూండా రాజకీయాలు మొదలయ్యాయి, కాంగ్రెస్ నాయకులకు బుద్ధి రావాలని నిన్న బిజెపి బంధు ప్రకటించింది దానికి అనుగుణంగా చండూరు మున్సిపాలిటీ ప్రజలు స్వచ్ఛందంగా బందు పాటించారు దానికి భారతీయ జనతా పార్టీ తరఫున చండూరు మున్సిపాలిటీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పథకం ప్రకారమే బిజెపి కార్యకర్తల పై దాడి. గతంలోనే భయభ్రాంతులకు గురి చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ దాడిని ప్రజలందరు ఖండించాలి.పథకం ప్రకారమే బిజెపి కార్యకర్తలను హత్య చేయడానికి యత్నించారు. దాడికి దాడికి పాల్పడిన వారిని ఇప్పటివరకు అరెస్టు. తూతు మంత్రం గా అరెస్టు, చేసి రాత్రికి రాత్రే వదిలిపెట్టారు.మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన నెల రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు గూండాల్లా వ్యవహరిస్తున్నారు. దాడికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తాం.నల్లగొండ జిల్లాలో శాంతి భద్రతలు పూర్తిగా వైఫల్యమయ్యాయి. ఫిర్యాదుల పేర్కొన్న 16 మందిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. కేసులు నీరు కార్చే పనిలో పోలీసులు ఉన్నారు. కాంగ్రెస్ మంత్రులు ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసి పాలనను గాలికి వదిలేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ ,బొమ్మరబోయిన రాజు,అన్నెపర్తి యాదగిరి ,ముదిగొండ ఆంజనేయులు,పిన్నింటి నరేందర్ రెడ్డి ,వంగూరి రాఖీ ,బూతరాజు శ్రీహరి,సోమ నర్సింహ ,రంగా రెడ్డి ,మురళి మనోహర్ రెడ్డి,కోమటి వీరేశం ,బూతరాజు స్వామి ,సోమ శంకర్ ,నకిరేకంటి లింగస్వామి,పడసనబోయిన శ్రీను ,ఆవుల అశోక్ ,పాశం శ్రీనివాస్ రెడ్డి ,మిర్యాల వెంకటేశం మరియు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎంఈఓ మోరంపూడి సత్యనారాయణకు మాజీ ఎంపీ నామ నివాళి



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :తల్లాడ మార్చి17 :** తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఇఓ మోరంపూడి సత్యనారాయణ గారి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన స్వగృహానికి చేరుకుని సత్యనారాయణ గారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం వారి సోదరుడు మోరంపూడి ప్రసాద్ రావు తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, తల్లాడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీను, దుగ్గిదేవర అజయ్, బీఆర్ఎస్ నాయకులు నాయుడు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ కనకయ్య, శెట్టిపల్లి లక్ష్మణరావు, వెంకటరెడ్డి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- **జిల్లా కార్యదర్శి వేముల సదానంద్.**

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా మహాసభ ఈ నెల 29న ఖమ్మం లో జరుగుతుందని ఈ మహాసభలని కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కార్యదర్శి వేముల సదానంద్ పిలుపునిచ్చారు. ఈ రోజు తమ్మినేని సుబ్బయ్య భవనం నందు ప్రజానాట్యమండలి పాలేరు డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షులు మార్తి కొండల్ రావు, అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అమర కళాకారులకు సంతాపం తెలిపారు. నూతన డైరీ ఆవిష్కరణ ఉన్న కళాకారుల సమస్యలపై ప్రభుత్వాలు స్పందించట్లేదని కళాకారులు కదలాలని ఈ మహాసభల్లో చర్చించి ఆ సమస్యల పరిస్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించపోతున్నామని అందుకని కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ, డివిజన్ నాయకులు డి వెంకటేశ్వర్లు,కోటి, ఉపేందర్, మల్లయ్య, వీరబాబు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసి విద్యుత్ కోతలను అరికట్టాలి

- **నూతన పెన్షన్లు మంజూరి చేయాలి**
- **సిపిఎం డిమాండ్**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** విద్యుత్ కోతల వల్ల రైతుల మోటార్లు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని విద్యుత్ కోతలను అరికట్టినిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కమిటీ సభ్యులు గాజులఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం గోపరాజుపల్లి గ్రామంలో ఇంటింటి సిపిఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కోతలవల్ల రైతుల ట్రాన్స్ఫార్మర్లు మోటార్లు కాలిపోతున్నాయని దీంతో రైతాంగం అంతా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే విద్యుత్ కోతలను అరికట్టి నిరంతరాయంగా సరఫరాను అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పెన్షన్లను పెంచడంతోపాటు అర్హులందరికీ పెన్షన్లు అందిస్తామని చెప్పిన మాటలు అమలకు నోచుకోలేదని అన్నారు. అనేకమంది వృద్దులు, వికలాంగులు, వితంతువులు రెండున్నర సంవత్సరాలుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం నూతన పెన్షన్ల మంజూరులో వైఫల్యం చెందిందని విమర్శించారు. వృద్ధులకు,వితంతువులకు 4,000/రూపాయలు, వికలాంగులకు 6,000/ రూపాయలు పెంచి ఇస్తామని చెప్పిన హామీ నీటి మీద మూటలాగా తయారైందన్నారు, వెంటనే నూతన పెన్షన్లు మంజూరు



చేయాలని డిమాండ్ చేశారు. గోపరాజుపల్లి పాల సెంటర్ నుండి మూసికి వెళ్ళే రోడ్డు మంజూరు అయిందని చెప్పిన మాటలు నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు, వెంటనే రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని, వేములకొండ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గోపరాజుపల్లి నుండి దుప్పెల్లి వరకు అసంపూర్తిగా ఆగిపోయిన బీటీ రోడ్డును వెంటనే నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి ఏనుగుల నరసింహ, సహాయ కార్యదర్శి సలిగంజి రాజయ్య, నాయకులు గాజులమల్లయ్య, రుద్రపల్లి లింగయ్య, సలిగంజి నరసింహ, రుద్రపల్లి రామలింగం, సలిగంజి నవీన్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## కొఠారి కమిషన్ నివేదిక ప్రకారం విద్యకు 30 శాతం నిధులు కేటాయించాలి

**బిఎస్పి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు**




**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** నేలకొండపల్లి: ఈ నెల 20 న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో కొఠారి కమిషన్ నివేదిక ప్రకారం విద్యకు 30 శాతం నిధులు కేటాయించాలని బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు కోరారు. అధికారంలోకి వస్తే విద్యారంగంలో మార్పులు తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. గతంలో ఏడు శాతం మాత్రమే నిదులు కేటాయించిందని అవి కూడా పూర్తిస్థాయిలో విడుదల చేయలేదని అన్నారు. విద్య సమాజాభివృద్ధికి దోహదపడినా తగిన నిధులు కేటాయించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్న ప్రతి కార్యక్రమంలో పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తామని ప్రగల్బాలు పలుకుతున్నారనీ, కాని క్షేత్రస్థాయిలో సరైన మౌలిక వసతులు లేక ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుంటే తమని ప్రశ్నించటం ప్రారంభిస్తారని తద్వారా తమ ఉనికిని కోల్పోవాల్సి వస్తుందని నాయకులు విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి మండలానికి కనీసం ఐదు తెలంగాణ పబ్లిక్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి

రాష్ట్రంలో సుమారు 18 వేలకు పైగా టీచర్ పోస్టులు, 80 శాతానికి పైగా యూనివర్సిటీలల్లో టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఏడాదిలో రెండు లక్షలు ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో పెండింగులో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్, స్కాలర్షిప్లను విడుదల చేస్తూ పెంచిన ఫీజులను ఉపసంహరించుకోవాలని కోరారు.

## ఖమ్మంలో జర్నలిస్టులు 2వ రోజు రిలే నిరాహార దీక్షలు

- **మద్దతు తెలిపిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం**
- **మంద వెంకటేశ్వర్లు ఖమ్మం జిల్లా మీడియా కన్వీనర్**
- **ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి మార్చి 17 :** జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా మీడియా కన్వీనర్ మంద వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై ఖమ్మం ప్రెస్ క్లబ్లో మంగళవారం రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మంద వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న జర్నలిస్టుల రిలే నిరాహారదీక్షలకు రాష్ట్ర కమిటీ మరియు ఖమ్మం జిల్లా కమిటీ తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించబడిన 23.02 ఎకరాల భూమిని సొసైటీలో సభ్యత్వం కలిగిన 320 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి పాటుపడే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల చేత లబ్ధి చేకూరే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జర్నలిస్టులకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు.





## భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల స్మారక వారోత్సవాలను జయప్రదం చేయండి..

**ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కమిటీలు**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** విప్లవ వీరుడు భగత్సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న భగత్ సింగ్ స్మారక యువజన ఉత్సవాలు జయప్రదం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు తుడుం ప్రవీణ్, బొడ్డు మధు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరంలో యువతకు మార్గదర్శకులుగా నిలిచిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల ఆశలను నేటి యువత ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. సామాజిక న్యాయం, లౌకికత్వం ,సమానత్వం కోసం పోరాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల త్యాగం భారత యువతకు పూర్తిగా నిర్మిస్తుందని తెలిపారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం విద్యారంగంపై దాడులు ప్రజాస్వామ్య హక్కులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల ఆలోచనలు నేడు మరింత అవసరం అవశ్యకంగా మారాయని వారు తెలిపారు. యువత సమాజ మార్పు కోసం చైతన్యవంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజానికి పట్టిపీడిస్తున్న గంజాయి డ్రగ్స్ బెట్టింగ్ యాప్స్ తో యువత పెడదోరనులు పడుతున్నారని వాటికి వ్యతిరేకంగా విద్యార్థి యువత నడుం బిగించాలని సూచించారు. రాబోయే రోజుల్లో నిర్వహించనున్న భగత్ సింగ్ స్మారక యువజన ఉత్సవాలలో భాగంగా జిల్లావ్యాప్తంగా సెమినార్లు సంస్కృతిక కార్యక్రమాలు చర్చా వేదికలు యువజన ర్యాలీలు డ్రగ్స్ గంజాయి బెట్టింగ్ యాప్ వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వంకాయలపాటి రాజు, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్ జిల్లా నాయకులు లోకేష్, జానీ, అశోక్, డివైఎఫ్ఐ ఖమ్మం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కూచిపూడి నరేష్, రావులపాటి నాగరాజు,జిల్లా కమిటీ సభ్యులు మాచర్ల రాజశేఖర్,మాజీ నాయకులు ఇంటూరి అశోక్, సురేష్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## నక్క బాటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అధికారులకు గ్రామస్తుల ఫిర్యాదు

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 17:** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని మంగపేట గ్రామంలో నక్క బాటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిన్నారం ఎమ్మార్వోకు ఫిర్యాదు చేయగా, సంబంధిత అంశంపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఈ అంశంపై మున్సిపాలిటీ కమిషనర్కు కూడా గ్రామస్తులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇదే నక్క బాటలో గతంలో ఉపాధి హామీ పథకం ద్వారా రహదారి పనులు నిర్వహించినట్లు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. కావున ఈ అంశంపై వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.



# ఆరెగూడెం ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ నదుల సంరక్షణ పై పేపర్ ప్రజెంటేషన్ పోటీలు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** అంతర్జాతీయ నదుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా నేలకొండపల్లి మండలం పరిధిలోని ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నదుల సంరక్షణ దాని ఆవశ్యకత అనే అంశంపై పేపర్ ప్రజెంటేషన్ పోటీలను నిర్వహించటం జరిగింది ఈ పోటీలలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని తమ పేపర్ ప్రజెంటేషన్ చేయడం జరిగినది ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిది గా నేషనల్ గ్రీన్ కాప్స్ జిల్లా సమన్వయకర్త ఇనుముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నదుల యొక్క సంరక్షణ యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ సేవ్ రివర్, సేవ్ లైఫ్, సేవ్ ఫ్యూచర్ . నదులు మన భూమికి జీవనాధారాలు ,వ్యవసాయం పరిశ్రమలకు అవసరమైన నీటిని అందిస్తాయి మరియు అనేక జీవవ్యవస్థలను నిలబెడతాయి. ప్రాచీన కాలం నుండి మనుషులు నదీ తీరాల్లో నివసిస్తూ అభివృద్ధి చెందారు. అందువల్ల నదులు మన సంస్కృతి ఆర్థిక వ్యవస్థ దైనందిన జీవితంలో ముఖ్యమైన భాగంగా ఉన్నాయి. అయితే ఇటీవల కాలంలో మానవ కార్యకలాపాల వల్ల నదులు తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి నదుల సంరక్షణ అత్యంత అవసరమైనది. నదుల కాలుష్యం ప్రధాన సమస్య. పరిశ్రమల వ్యర్థాలు, మలిన జలాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, వ్యవసాయంలో ఉపయోగించే రసాయనాలు సరైన శుద్ధి లేకుండా నదుల్లో కలుస్తున్నాయి. దీని వల్ల నీరు కలుషితమవుతుంది, జలచరాలు నష్టపోతాయి మరియు మనుషుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. అలాగే వ్యవసాయం మరియు గృహ అవసరాల కోసం అధికంగా నీటిని వినియోగించడం వల్ల నదుల నీటి మట్టం తగ్గుతుంది. అడవుల నరికివేత కూడా నదులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. చెట్లు నీటి చక్రాన్ని సమతుల్యం చేయడంలో మరియు మట్టి ఎరోషన్ను నివారించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. అడవులు నశిస్తే మట్టి నదుల్లోకి చేరి, నీటి ప్రవాహాన్ని తగ్గిస్తుంది. వాతావరణ మార్పులు కూడా వర్షపాతం నమూనాలను మార్చి కొన్ని ప్రాంతాల్లో వరదలు,




మరికొన్ని ప్రాంతాల్లో కరువులను కలిగిస్తున్నాయి. నదుల సంరక్షణ సుస్థిర అభివృద్ధికి అవసరం. ప్రభుత్వం, సంస్థలు మరియు ప్రజలు కలిసి నదులను కాపాడాలి. పరిశ్రమల మరియు గృహ మలిన జలాలను శుద్ధి చేసి మాత్రమే నదుల్లో విడుదల చేయాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణానికి అనుకూలమైన పద్ధతులను అనుసరించాలి అన్నారు. అడవులను పెంపొందించడం (అఫారేస్టేషన్) మరియు ఉన్న అడవులను రక్షించడం ద్వారా నదుల సహజ ప్రవాహాన్ని కాపాడవచ్చు. వర్షపు నీటిని సేకరించడం మరియు వ్యవసాయంలో నీటిని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా నదులపై ఒత్తిడిని తగ్గించవచ్చు. ప్రజల్లో అవగాహన కల్పించడం కూడా చాలా ముఖ్యం. ముగింపుగా, నదులు అమూల్యమైన సహజ వనరులు. వాటిని భవిష్యత్ తరాలకు కాపాడటం మన బాధ్యత. బాధ్యతాయుతమైన పద్ధతులను అనుసరించి ప్రకృతిని గౌరవిస్తే, నదులు శుభ్రంగా, ఆరోగ్యంగా ప్రవహిస్తూ జీవాన్ని నిలబెడతాయి అన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు బసవేశ్వర రావు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు రుక్మిణి ,ఆంగ్ల ఉపాధ్యాయులు వెంకన్న ,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు నాగుల మీరా, హిందీ ఉపాధ్యాయులు తారా బేగం మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన గుడిపాటి లక్ష్మీనరసింహ





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామం నుండి వెంబయి గ్రామం వరకు రోడ్డు నిర్మాణ పనులు నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రత్యేక చొరవతో ప్రారంభం అయ్యాయి. ఈ రోడ్డు పనులను చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడిపాటి లక్ష్మీనరసింహ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ఎలికట్టె నుండి వెంబయి వరకు రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందని, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తీసుకెళ్లే అవకాశం కలుగుతుందని చెప్పారు.అదేవిధంగా ఈ అభివృద్ధి కార్యక్రమానికి సహకరించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలికట్టె గ్రామ సర్పంచ్ సాగర్ల యాదమ్మ యాదయ్య,ఉప సర్పంచ్ మండలి శ్రీనివాస్ యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండకింది అశోక్ రెడ్డి,కొండకింది వెంకటరెడ్డి, వార్డ్ నెంబర్లు గోపగోని వెంకన్న, జాంగిర్, మాజీ సర్పంచ్ ఉయ్యాల సత్తయ్య, ఉయ్యాల వెంకటయ్య,కొండా సత్తయ్య,ఉయ్యాల క్రిష్టయ్య, కొండకింది ఇంద్ర రెడ్డి, ఉయ్యాల నవీన్ స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కూరగాయల సంత వేలం దక్కించుకున్న పందుల శ్రీను

**బుధవారం రోజు పశువుల సంత వేలం**

**1 లక్ష 69 వేల రూపాయలు**

**మునుగోడు మార్చ్ 17 క్రైమ్ మిర్రర్ :** మునుగోడు గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ అధ్యక్షతన పశువుల సంత,కూరగాయల సంత వేలం వేయడం జరిగింది.జిల్లా పంచాయతీ అధికారి మునుగోడు మండల ప్రత్యేక అధికారి



కరంటోతు శంకర్ నాయక్ సమక్షంలో జరిగిన వేలంలో కూరగాయల సంత వేలం పందుల శ్రీను 1 లక్ష 69 వేల రూపాయలు పాడి దక్కించుకున్నారు..పశువుల సంతకు అప్సెట్ ప్రైస్ రాకపోవడంతో బుధవారం వాయిదా వేయడం జరిగిందని సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి తెలిపారు..ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి,, ఎంపీవో కేదార్నాథ్, సిబ్బంది పాల్గొన్నారు..

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

**తెలంగాణ సాహితి కన్వీనర్ పారుపల్లి ఝాన్సీ**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** సమాజంలో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధించాలని తెలంగాణ సాహితీ కన్వీనర్ పారుపల్లి ఝాన్సీ అన్నారు. మంగళవారం నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పారుపల్లి ఝాన్సీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించినప్పుడే సమాజం బాగుపడుతుందని అన్నారు. మహిళ ఒక వ్యక్తి కాదని సమాజాన్ని ముందుకు నడిపించే మహాశక్తి అని మహిళలేని ప్రపంచమే శూన్యమన్నారు. నేటి ఆధునిక సమాజంలో పురుషులకు దీటుగా మహిళలు కూడా అన్ని రంగాలలో రాణించడం అభినందనీయమన్నారు. మహిళలు వారు పనిచేస్తున్న ప్రదేశాలలో ఇంకా అనేక అవమానాలు వివక్షతలకు గురికావడం బాధాకరమన్నారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ విధానాల వల్ల మహిళలపై ఇంకా దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మహిళల పట్ల గౌరవభావం పెరిగేలా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పారిశుద్ధ మహిళ కార్మికులను, హాజరైన మహిళామూర్తులను ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాస్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య, క్యాంప్ చైర్మన్ మచ్చ రేణుక, క్యాంపు వైస్ చైర్మన్ పాల్వాయి శ్రీదేవి, మండల వ్యవసాయ అధికారిణి ఎం రాధ, ఏపీవో ఆర్ సునీత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, సేంద్రియ వ్యవసాయ ప్రచారకురాలు వసుంధర, గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ మద్దినేని మహేష్, భక్త రామదాసు సర్వీసె సొసైటీ సెక్రటరీ గెల్లా వెంకటరమణగుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, మాజీ అధ్యక్షులు గెల్లా జగన్మోహన్రావు, ఎల్లంపల్లి శ్రీనివాసరావు, వల్లంచెట్ల భాస్కరరావు, ఎలమద్ది లెనిన్, ఏటుకూరి వెంకటరామారావు, పాలడుగు పూర్ణచంద్రరావు, మచ్చ రఘుపతి, చెట్ల భాస్కర్ రెడ్డి, సర్వీస్ సొసైటీ సభ్యులు కొలారి వెంకటాచారి, నంచర్ల దేవిప్రసాద్, ఎర్ర సైదయ్య, భవనాసి దుర్గారావు, దేవరశెట్టి లక్ష్మణరావు, షేక్ ఖాసింసాహెబ్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# నిజమైన సేవకులకు అవకాశం కల్పించాలి



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ప్రభువైన ఏసుక్రీస్తు బోధనలను ప్రజలకు అందిస్తూ ఆధ్యాత్మిక సేవ చేస్తున్న నిజమైన సేవకులకు బిషప్ గా అవకాశం కల్పించాలని డోర్నకల్ డయాసిస్ అధ్యక్ష మండల పీఠం ఎన్నికల బిషప్ అభ్యర్థి కె. సేనంరాజు కోరారు. ఖమ్మం శ్రీనివాసనగర్లోని బృందావనం గార్డెన్స్లో మంగళవారం చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సీఎస్ఐ) డోర్నకల్ డయాసిస్ అధ్యక్ష మండల పీఠాధిపతి ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఖమ్మం. భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, ఏపీ రాష్ట్రంలోని తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి డయాసిస్లోని గ్రూపు చైర్మన్లు, గ్రూపు కార్యదర్శులు, సభ్యులు 1000మంది ప్రతినిధులు హాజరై పలు అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ బీజీ క్లెమెంట్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బిషప్ అభ్యర్థి కె. సేనంరాజు మాట్లాడుతూ... మే 10న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం సెయింట్ ఆండ్రూస్ చర్చిలో డోర్నకల్ డయాసిస్ బిషప్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు ఈఎన్నికల్లో కె. సేనంరాజు ప్యానల్ నుంచి కేటీ విజయకుమార్, ఆర్. ఇజ్రాయేల్రెడ్డి, జీజే కాంతారాణి పోటీ చేస్తున్నారని వెల్లడించారు. కొందరు రియల్టర్లు, కుహనా ఆధ్యాత్మిక వేషధారులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, వారి నుంచి డయాసిస్లోని క్రైస్తవ సంఘాలను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. డయాసిస్లో గతంలో జరిగిన పొరపాట్లను సమీక్షించుకొని భవిష్యత్తులో పునరావృతం కాకుండా సీనియర్ సంఘకాపరులైన నలుగురు అభ్యర్థులకు సభ్యులు తమ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, డయాసిస్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు అనంతరం 320మంది సభ్యులు సేనంరాజు ప్యానలకు మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఆరు జిల్లాలకు చెందిన గ్రూపు కార్యదర్శులు ఐజక్ మల్లికార్జున్, ఆముదాల ప్రసాద్, ఇ. కిశోర్, రితేశ్రెడ్డి, వేము కృష్ణ, నెమ్మాది నవీన్, స్వర్ణప్రేమలత, శాంతారాజ్యం, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# కాజీపల్లి ఘనంగా రేణుక ఎల్లమ్మ జాతర

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 17:** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి బోనాల జాతర కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పటాన్చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలను బాల్రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు, దేవి అలంకరణలు నిర్వహించగా, మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గద్దె నర్సింహా, ఆకుల నవీన్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్ గౌడ్, గద్దె గణేష్, అర్కలా సురేష్, గండి కుమార్ యాదవ్, బొల్లారం మాజీ కౌన్సిలర్ బీరప్ప యాదవ్, మాజీ వార్డు మెంబర్ కృష్ణ యాదవ్, సింహాచలం, జగన్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# సిపిఐ పార్టీ కి కామ్రేడ్ పల్లేటి ఎల్లయ్య మరణం తీరని లోటు

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ అంజయ్య చారి**

**క్రైమ్ మిర్రర్,నాంపల్లి:** మండలంలోని కేతపల్లి గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ పల్లెటి ఎల్లయ్య అకాల మరణం పార్టీకి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ అంజయ్య చారి అన్నారు. మంగళవారం వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎల్లయ్య సిపిఐ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ పార్టీ ఉద్యమాలలో చురుకుగా పాల్గొనే వ్యక్తి, అలాంటి వ్యక్తి మరణించడం గ్రామ శాఖ పార్టీ కి తీరని లోటు, ఆయన మరణం బాధాకరం, ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం కమ్యూనిస్టులుగా మన కుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన బోయిన రమేష్, సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు, మండల కార్యవర్గ సభ్యులు, ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, గిరి స్వామి, కానుగుల మహేష్, స్వేరో యూనియన్ అధ్యక్షులు ఆకులపల్లి నరేష్ , బుషిపాక యాదయ్య ఉప సర్పంచ్, పల్లేటి కృష్ణ, పల్లేటి వెంకటయ్య, పల్లేటి ఈశ్వర్, కాశీ మల్ల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 17:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని బస్తీ దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, శెట్కార్ గ్రౌండ్స్ మరియు ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని కలెక్టర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. రోజూ ఓపీకి వచ్చే రోగుల వివరాలపై ఓపీ రిజిస్టర్ను పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయానికి అందుబాటులో ఉన్నారా అనే విషయాన్ని కూడా రోగులను అడిగి తెలుసుకున్నారు.ఢఫార్మసీ గదిలో మందుల స్టాక్ రిజిస్టర్ను పరిశీలించి, అవసరమైన అన్ని ఔషధాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆసుపత్రి మరియు పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం శెట్కార్ గ్రౌండ్స్ను సందర్శించిన కలెక్టర్, ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మరియు మరమ్మత్తులకు అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. స్టేడియం వినియోగానికి డైలీ రెంట్ నిర్ణయించాలని, అక్కడి షాపుల బకాయిలను వసూలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదనంతరం ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని సందర్శించి, రూఫ్ లీకేజీ, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అవసరమైన అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈడబ్ల్యూఐడీసీ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో సబ్ కలెక్టర్ ఉమా హారతి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అవినాష్ నాయక్, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సేవే లక్ష్యం కావాలి

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి
- గువ్వలగూడెంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** విద్యార్థి దశ నుంచే విద్యార్థులు సేవా భావాన్ని అలవరచుకోవాలని, సేవనే లక్ష్యంగా చేసుకోవాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి అన్నారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని గువ్వలగూడెం గ్రామంలో ప్రత్యేక శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం విభాగం ఆదేశాల మేరకు ఈనెల 17వ తేది నుండి 23వ తేది వరకు ఈ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం జరగనున్నట్లు తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక శిబిరం జరగనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారని తెలిపారు. వారం రోజులపాటు గ్రామంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో గ్రామస్తులు భాగస్వామ్యమై ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గువ్వలగూడెం గ్రామ సర్పంచి రావెళ్ల జ్యోతి మాట్లాడుతూ గువ్వలగూడెం గ్రామ పంచాయితీ అభివృద్ధిలో నేలకొండపల్లి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భాగస్వాములు కావడం చాలా సంతోషకరమన్నారు. ప్రస్తుత ప్రత్యేక శిబిరం ద్వారా మరింత అభివృద్ధి జరిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన గువ్వలగూడెం గ్రామపెద్ద, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్ మాట్లాడుతూ గువ్వలగూడెం గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి విద్యా, వైద్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించడానికి వచ్చిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నేలకొండపల్లి ఎన్ఎస్ఎస్. విభాగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి




గ్రామంలో కొన్ని సమస్యలు ఉంటాయని ఈ గ్రామంలో కూడా కొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలకు కొన్ని సలహాలు, సూచనలు చేయాలన్నారు. విద్యార్థుల సమన్వయం, ఐక్యతతో దేనినైనా సాధించవచ్చన్నారు. వారం రోజుల పాటు జరిగే ప్రత్యేక శిబిరంలో సైబర్ నేరాలు, ఆరోగ్యంపై అవగాహన, మద్యపానం వల్ల కలిగే నష్టాలు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడంతో పాటు మరికొన్ని సమస్యల మీద ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అందుకు గ్రామం తరపున తమ సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాలు విజయవంతం కావడానికి గ్రామస్తులు పూర్తి సహకారం అందిస్తారని అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఈ వారం రోజులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉదయం పూట శ్రమదానం, మధ్యాహ్నం ఏదో ఒక అంశంపై అవగాహన సదస్సులు ఉంటాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో గ్రామంలోని సమస్యలను తెలుసుకుని గ్రామస్తులతో సఖ్యతతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి వెంకటేశ్వరరెడ్డి, అధ్యాపకులు, గువ్వలగూడెం వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఏసీబీ సోదాలతో బయటపడ్డ అవినీతి అధికారులు అపవిత్ర బంధం

- అవినీతి అధికారులను వెనకేసుకొస్తున్న కాంగ్రెస్ నాయకులు : అర్కల కామేష్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో తాజాగా జరిగిన ఏసీబీ సోదాలు అధికారులు మరియు అధికార పార్టీ నేతల మధ్య ఉన్న అపవిత్ర బంధాన్ని నిరూపించాయని మీర్పేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కాల కామేష్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా కమిషనర్ సరస్వతి బదిలీ అయిన కేవలం నెల రోజుల్లోనే మళ్ళీ అదే స్థానానికి రావడం వెనుక ఉన్న కుట్ర ఇప్పుడు సాక్ష్యాధారాలతో సహా బయటపడిందని, దొంగ ఫైళ్ల రక్షణ కోసమే కమిషనర్ సరస్వతి బదిలీ అయిన నెల రోజుల్లోనే కాంగ్రెస్ నాయకుల ప్రోత్సలంతోనే మళ్ళీ అదే సీటులోకి రావడం వెనుక ఉన్న అసలు కారణం బహిర్గతమైందని, గతంలో ఆమె చేసిన అక్రమాలను, దొంగ ఫైళ్లను కాపాడుకోవడానికే అని ఇప్పుడు ఏసీబీ సోదాల ద్వారా నిర్ధారణ అయిందని, ఈ అవినీతి చక్రంలో కమిషనర్‌తో పాటు ఏఎంసీ శ్రీధర్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి మరియు ఇతర అధికారులు కలిసి ముందస్తు ప్రణాళికతో ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్నారని, శానిటేషన్ విభాగంలో బినామీ ఏజెన్సీలతో కలిసి కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడ్డారని, లక్ష రూపాయల లోపు ఉన్న పనుల ఫైళ్లను సృష్టించి, నిబంధనలను తుంగలో తొక్కి నిధులను కాజేశారని, అవినీతి ఆరోపణలు ఉన్న అధికారులను పట్టుబట్టి మరీ అదే స్థానాల్లో కూర్చోబెడుతున్న కాంగ్రెస్ నాయకులు, ప్రజల సొమ్మును దోచుకోవడానికి అధికారులను పావులుగా వాడుకుంటున్నారని, ఒక అధికారి బదిలీ అయిన నెల రోజులకే మళ్ళీ అదే సీటుకు రావడం, ఇతర అధికారులు వారికి సహకరించడం వెనుక ఉన్న మర్మమేమిటో ప్రజలందరూ గమనించాలి, తన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి, కాంగ్రెస్ నేతలకు కమీషన్లు అందించడానికే ఆమెను మళ్ళీ తీసుకువచ్చారని, ఇలాంటి అవినీతి అధికారులను కాంగ్రెస్ పార్టీ ఎందుకు పెంచి పోషిస్తోందో సమాధానం చెప్పాలని, అంతేకాకుండా ఏసీబీ సోదాల్లో దొరికిన దొంగ ఫైళ్ళు, 9లక్షల లోపు ఉన్న అక్రమ అనుమతులపై పూర్తిస్థాయి నివేదికను ప్రజల ముందు ఉంచాలని, అవినీతి అధికారులకు కొమ్ముకాస్తున్న కాంగ్రెస్ నాయకుల అసలు స్వరూపాన్ని బడంగ్‌పేట్ ప్రజలందరికీ వివరిస్తామని, అంతేకాకుండా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాన్ని ఉధృతం చేస్తామని అర్కల కామేష్ రెడ్డి తెలిపారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి సమగ్ర భూ రీసర్వే అవసరం: కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 17:** భూములకు సంబంధించిన వివాదాలు తగ్గించి రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీసర్వే కార్యక్రమంలో రైతులు తప్పనిసరిగా పాల్గొని తమ భూములను రీసర్వే చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. భూములకు సంబంధించిన సమస్యలు, సరిహద్దు వివాదాలు తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంగళవారం నాగలిగిద్ద మండలంలోని వల్లూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని భూముల రీసర్వేపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలో ఎంపిక చేసిన 17 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ మరియు అటవీశాఖ అధికారుల సమన్వయంతో ఆధునిక రోవర్ సాంకేతికతను వినియోగించి వ్యవసాయ భూముల రీసర్వే నిర్వహించి, భూముల ఖచ్చితమైన హద్దులను నిర్ధారిస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత భూములపై ఉన్న వివాదాలు తగ్గి రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.



భూముల కొలతలు సరిగ్గా నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో భూ రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూములను రీసర్వే చేయించుకుంటే భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అవినాష్ నాయక్, తహసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ ను నూతన పాలకవర్గం అభివృద్ధి చేసి చూపించాలి

**చౌటుప్పల్,మార్చ్ 17, క్రైమ్ మిర్రర్ :** మహిళ అంటే ఆదిపరాశక్తి అని చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఎన్నికైన మహిళా కౌన్సిలర్లు ఈ ఐదు సంవత్సరాల్లో చౌటుప్పల్ లో ఎటువంటి సమస్య లేకుండా చౌటుప్పల్ ను అభివృద్ధి చేయాలని కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ మొగదాల పావని రమేష్ బాధ్యతల స్వీకరణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులకు నూతన పాలకవర్గం సభ్యులు, పండితులు వేదమంత్రాలతో, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని ఛాంబర్ లో చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ను ఎమ్మెల్యే కోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు కుర్చీలో కూర్చోబెట్టి సన్మానించి ఆశీర్వదించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో 46 మంది లబ్ధిదారులకు 46 లక్షల 5336 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ముగుదాల పావని రమేష్ గౌడ్, ఆర్డీవో వి శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మున్సిపల్ నూతన పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మండల అధ్యక్షులు బోయ



దేవేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,బొబ్బిళ్ల మురళి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు, కళ్యాణ లక్ష్మి లబ్దిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.